Mulugu.com

# 2011- రాశిఫలాలు

## మకరం

**జనవరి** ఈ మాసం ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. గతంలో వద్దు అనుకున్న వ్యవహారహాలను తిరిగి పరిశీలిస్తారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ అంశాన్ని నిర్లక్ష్యంచేయరు. సంతాన పురోభివృద్ధిని పైన స్వయంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. నూతన ఉద్యోగ యత్నాలను ముమ్మరం చేస్తారు. సరికొత్త నిర్ణయాలను అనుకున్న విధంగా అమలు పరచగలుగుతారు. వృత్తిపరంగా మధ్యస్తమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. నిత్యం శ్వేతార్కగణపతిని సిద్ధగంధంతో పూజించడం చెప్పదగినది.

**ఫిబ్రవరి** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. పెట్టుబడులకు తగిన సహాయం అందుకుంటారు. దీర్ఘకాలిక ఋణాల నుండి వెసలుబాటు లభిస్తుంది. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలకు గాను పరిష్కారమార్గాలను అన్వేషిస్తారు. విదేశీ పర్యటనలు లాభిస్తాయి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు అందుకుంటారు. మిత్రులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. నూతనమైన వ్యాపార విషయములకు కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో ధూపం వేయడం చెప్పదగినది.

**మార్చి** ఈ మాసం యాధృచ్చికంగా జరిగే సంఘటనలు మీకు ఎంతగానో మేలు చేకూరుస్తాయి. అనవసర విషయాలతో కాలయాపన చేస్తున్న సన్నిహిత వర్గానికి హితవు చెబుతారు. నలుగురినీ కలుపుకొని పోయే తత్వాన్ని కలిగి ఉంటారు. మాట తీరులో జాగ్రత్తలు వహించండి. మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికంగా ఉంటారు. వాయిదాల మీద వాయిదా పడుతూవస్తున్న ఓ కార్యక్రమం కార్యరూపాన్ని సంతరించుకోగలుగుతుంది. శుభాకార్యాలకు సంబంధించిన అంశాలు పురోగమనంలో ఉంటాయి. గోప్యతకు ప్రాధాన్యతనివ్వడం చెప్పదగినది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

**ఏప్రిల్** ఈ మాసం చిన్నచిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు వహించండి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. స్థిరాస్తి వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. ధనం ఉంటే అన్ని సమస్యల నుండి గట్టెక్కవచ్చునని నిరూపించే విధంగా ఈ మాసం ఓ సంఘటన చోటు చేసుకుం టుంది. నిజమైన ఆప్తులెవరన్నది తెలుసుకోగలుగుతారు. నిత్యం రుద్రకవచం పఠించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** ఈ మాసం శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కోర్టు కేసుల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. వాహనాల విషయంలో మెలకువ అవసరం. నూతన అవకాశాలు మీ దరికి చేరతాయి. నిత్యం గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**జూన్** ఈ మాసం చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. కోపతాపాలకు,వివాదాలకు దూరంగా వుండడం మంచిది. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. పూర్వపు మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. నిత్యం లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయడం చెప్పదగినది.

**జూలై** ఈ మాసం క్రయవిక్రయాలు సాగిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. మీ వలన ఈ వారం ఓ మంచిపనిసానుకూల పడుతుంది. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. గతంలో చేసిన కృషి తాలూకూ ఫలితాలను ఇప్పుడు అందుకోగలుగుతారు. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. ముక్కుసూటిగా వ్యవహరించే మీ నైజం వలన లౌక్యం లోపిస్తుంది. వృద్ధులు పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటారు. వారి సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

**ఆగస్టు** ఈ మాసం కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూ వివాదాలు, కోర్టు కేసుల నుండి బయటపడతారు. ప్రముఖులను కలుసుకుని కీలక సమాచారం అందుకుంటారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ధనలాభం పొందుతారు. విద్యార్థులు అధికంగా శ్రమించవలసి ఉంటుంది. నిత్యం సరస్వతీ తిలకాన్ని మీరు ధరించడం చెప్పదగినది. మిమ్మల్ని తమ మాటతీరుతో మభ్యపెట్టిపనులను చక్కబెట్టుకోవాలి అనుకునేవారు భంగపడతారు.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** ఈ మాసం చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుంటుంది దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు.వాహనం, స్థలం కొనుగోలు సానుకూల పడుతుంది. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ప్రముఖులతో ఆసక్తికరమైన సంభాషణలు సాగిస్తారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శక్తికి మించిన బాధ్యతలను నెత్తికెత్తుకుంటారు. కష్టపడితేనే ఫలితాలు తీయగా ఉంటాయని భావిస్తారు. మీ వారికి కూడా ఈ సలాహాలనే ఇస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**అక్టోబరు** ఈ మాసం చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఎంతటి పనినైనా పట్టుదలతో పూర్తి చేస్తారు.సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు బదిలీ సూచన. రాజకీయ, కళా,సాహిత్య రంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. గృహం కొనుగోలు యత్నాలు సాగిస్తారు. శుభకార్యాలను నిర్వహిస్తారు.సమాజంలోని ఉన్నత స్థాయివర్గం వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఆత్మ సంతృప్తిని కలిగి ఉంటారు. ఇన్నాళ్ళు మీకు తెలియని ఒక వాస్తవాన్ని తెలుసుకుంటారు.

**నవంబరు** ఈ మాసం నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. బాధ్యతల వెనుక ఉన్న క్లిష్టమైన సమస్యలు ఒక్కొక్కటిగా మీ ముందుకు వస్తాయి. ఇష్టం లేకపోయినా, నమ్మకం లేకపోయినా కొందరిని తాత్కాలికంగా నమ్మాల్సిన స్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో ఇబ్బందులు కలిగించే వర్గం మళ్ళీ పుంజుకుంటారు. మీ పలుకుబడి అన్ని విధాలుగా ఉపకరిస్తుంది. కుటుంబ పరమైన విషయాలు నిర్లక్ష్యం చేశారని విమర్శలు వస్తాయి. విమర్శలకు భయపడరు. బ్యాంక్ సంబంధితమైన ఋణాలు మంజూరవుతాయి. వాయిదా వేస్తూ వచ్చిన ఒక వ్యవహారంలో నిర్ణయాలను స్పష్టంగా తెలియచెప్పవలసి వస్తుంది.

**డిసెంబరు** ఈ మాసం ప్రతికూల అంశాలను అనుకూలంగా మలచుకోవడానికి చేసే యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. వ్యక్తిగత పురోభివృద్ధి, భార్య,పిల్లలు వంటి కుటుంబ వ్యవహారాలు అన్నింటినీ సమర్థించుకోవలసి రావడం వత్తిడికి గురి చేస్తుంది. శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. మీకంటూ ఒక స్థాయినీ, స్థానాన్ని ఏర్పరచుకోగలుగుతారు. మనస్సుకు నచ్చింది చేయడమే తప్ప ఇతర విషయాలను ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోరు. సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాలను సాగిస్తారు. ఉపయుక్తమైన సంభాషణలు, చర్చలు ఫలిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంలో అరటినార వత్తులనుంచి దీపారాధన చేయండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved